విమల గెలుపునకై సీపీఐ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - మల్కాపురం: ఇండియా కూటమి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమలను గెలిపించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు కాలనీ, దుర్గా నగర్, త్రినాధపురం, గుడివాడ అప్పన్న కాలనీలో సీపీఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేసి విమలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు, కాండ్రేగుల సత్యాంజనేయ, గెండప్పారావు, గోపాలరావు, మహిళా సంఘం నాయకురాలు కే.వనజాక్షి, జి.జయ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులకు తప్పని పింఛన్ కష్టాలు...

మండుటెండలో బ్యాంకులకు పరుగులు
గంటల తరబడి నిరీక్షణ



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రెండో రోజు పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద వృద్ధులకు నిరీక్షణ తప్పలేదు. ఈ ఎన్నికలు ఎందుకు వచ్చాయో మొర్రో... తమ పింఛన్ల కోసం పాట్లు పెట్టడానికేమో... ఈ ప్రభుత్వం పింఛన్ల పంపిణీ నెలకో పద్ధ తిలో అమలు చేస్తుంది... మండుటెండల్లో వడదెబ్బ లకు పిట్టల్లా రాలిపోతున్న వృద్ధులని లక్ష్యంగా చేసుకొని బ్యాంకుల్లో పింఛన్లు డబ్బు వేసి మా ఉసురు పోసుకున్నారని వృద్ధులు వికలాంగులు బోరుమంటున్నారు. శుక్రవారం గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్ని బ్యాంకులు పింఛన్ దారులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా, ఎవరి నోట విన్నా పెన్షన్ల పంపిణీ అంశమే వినిపిస్తోంది. పెన్షన్లపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటలు కూడా తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మండుటెండలో పింఛన్‌దారులకు పాట్లు తప్పడం లేదు. పెన్షన్ల కోసం ఎదురు చూసిన పెన్షన్‌దారులు మాత్రం తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నిన్నటి నుంచి పెన్షన్ల పంపిణీ ప్రారంభం అయినప్పటికీ రెండో రోజు శుక్రవారం కూడా మండుటెండల్లో బ్యాంకుల వద్దకు వచ్చి క్యూ కట్టిన పండుటాకులకు పడిగాపులు తప్పలేదు.

పెన్షన్ల కోసం ఉదయం నుంచి వృద్ధులు, వితం తువులు బ్యాంకుల వద్ద క్యూలైన్లలో పడిగాపులు పడాల్సి వచ్చింది. తీరా బ్యాంకుల్లోకి వెళితే మీది జీరో అకౌంట్, అకౌంట్లో డబ్బులు వెయ్యలేదు, తీయలేదు, అప్డేట్ చేసుకోండి, మీ ఆధార్ కార్డు తీసుకురండి.. అప్పుడు పింఛన్ ఇస్తామంటూ బ్యాంకు ఉద్యోగులు చెప్పడంతో బ్యాంకులకు వెళ్లిన వృద్ధులపాట్లు వర్ణణాతీతంగా చెప్పవచ్చు. ఈకేవైసీ చేయాలంటూ అనేకమంది బ్యాంకు ఉద్యోగులు వృద్ధులను గంటల తరబడి బ్యాంకుల్లోనే నిరీక్షించేలా చేస్తున్నారని అనేక మంది వాపోతున్నారు. మండుటెండల్లో మండిపోతున్న, ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటిపోతున్న, పింఛన్ డబ్బులపైనే ఆధారపడే పండుటాకులకు పరీక్ష గానే మిగిలింది. ఎన్నికల పుణ్యమా అంటూ ప్రభుత్వం పింఛన్లపై తమ ప్రతాపాన్ని చూపుతోందని అనేకమంది వృద్ధులు, వికలాంగులు మండి పడుతున్నారు. ఇంటింటికి పింఛన్లను పంపిణీ చేయడానికి అధికారులు ఉన్నప్పటికీ బ్యాంకుల్లో పింఛన్లు జమ చేసి తమకు నరకం చూపిస్తున్నారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క మొదటి వారం కావడంతో బ్యాంకుల్లో రద్దీ అధికంగానే ఉంది.

ప్రభుత్వ ఉద్యోగులు జీతాల కోసం, పదవి విరమణ చేసిన వారు పింఛన్ల కోసం బ్యాంకుల్లో క్యూలు కడుతున్నారు. విశాఖ జిల్లాలో 1,65,432 లబ్ధిదారులు ఉన్నారు. సరిగ్గా ఈ పాట్లన్నీ ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే ఎండలు మండిపోతున్నప్పుడే పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి విమలకు జన నీరాజనాలు

విశాలాంధ్ర - విశాఖ: విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి అత్తిలి విమల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం కంచరపాలెం ఏరియా పైడిమాంబ కాలనీ, చాకలిగడ్డ తదితర ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, మన్మధరావు, సీఎం చంద్రబాబు రెడ్డి, డి సి హెచ్ రాజబాబు, గురు బాబు, అర్జున్ రావు, కన్నబాబు, ఈశ్వరరావు, సత్తిబాబు, మర్రిపాలెం శాఖ కార్యదర్శి కోన కృష్ణారావు, మర్రి పాలెం శాఖ సహాయ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వంశీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, జ్యోతి, దుర్గ, భాను జాయ్, సునీల్, సుమన్, కంచరపాలెం శాఖ కార్యదర్శి మల్లయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్, మహిళా సమాఖ్య విశాఖ జిల్లా కార్యదర్శి ఎండి బేగం, మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి సుబ్బలక్ష్మి, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు జోలికి వస్తే సహించం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కును అమ్మడానికి వాడెవడు కొనడానికి వీడెవడు కొనేవాడిని అమ్మే వాడిని బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రగతి శీల మహిళా సంఘం శ్రీ విముక్తి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 1176వ రోజు రిలే నిరాహార దీక్ష కూర్మన్న పాలెంలో నిర్వహించారు. దీక్ష శిబిరాన్ని సంద ర్శించిన ఇండియా కూటమి నేతలు విశాఖపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సత్య రెడ్డి, గాజువాక సీపీఎం అభ్యర్థి జగ్గు నాయుడు, వారి అనుచ రులతో వచ్చి దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పోరాటాలు, బలిదానాలు, త్యాగాలతో సిద్ధించిన విశాఖ ఉక్కు వంటి ఉన్నతమైన కంపెనీలను కారు చౌకగా ఆదాని, అంబానీ, రిలయన్స్‌లకు కార్పొరేట్లకు అమ్మే హక్కు వీరికి ఎవరు ఇచ్చారని దుయ్య బట్టారు. స్టీల్‌ప్లాంట్ పోరాటంలో మొదట నుండి రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల నిరసన వ్యక్తం చేసినట్లుగా రైతు కూలీ సంఘం అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నేత కార్మికుల వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జి.అయోధ్యరామ్, వరసాల శ్రీని వాసరావు, పరంధామయ్య, ఎన్.రామారావు. పెద్దిరాజు, జే.రామకృష్ణ, డి.శ్రీనివాస్, నరేంద్ర పాల్గొన్నారు.

విశాఖలో బాలయ్య రోడ్ షో...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: బాలకృష్ణ రోడ్ షో కారణంగా నగరంలోని అన్ని ప్రాంతాలు జనంతో నిండి పోయాయి. పంచ్ డైలాగులతో వైసీపీపై బాలకృష్ణ విరుచుకుపడ్డారు. మూడు నియోజకవర్గాల్లో టీడీపీ కేడర్ ఉత్సాహంతో పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన వల్ల ప్రజలు తీవ్ర బందులు పడుతున్నారని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ప్రారంభమైన బాలకృష్ణ రోడ్ షో పశ్చిమ నియోజకవర్గంలో బహిరంగ సభ వరకు సాగింది. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్‌తోపాటు తూర్పు టిడిపి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు, పశ్చిమ టిడిపి అభ్యర్థి పి గణబాబు, ఉత్తర దక్షిణ నియోజకవర్గాల్లో కూడా రోడ్ షో ఉత్సాహభరితంగా సాగించారు.

దక్షిణంలో వైసీపీకి భారీ షాక్

ముగ్గురు మాజీ కార్పొరేటర్‌లు జనసేనలో చేరిక

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: దక్షిణ నియోజకవర్గం నుంచి ముగ్గురు మాజీ కార్పొరేటర్‌లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరారు. శుక్రువారం స్థానిక స్టార్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, 30వ వార్డుకు చెందిన సుందరనేని శేషలత, వైసీపీ నుంచి మాజీ కార్పొరేటర్, 27వ వార్డుకు చెందిన కల్లపల్లి వెంకట సీతారామరాజు (టాక్సీ రాజు), వైసీపీ నుంచి మాజీ కార్పొరేటర్ నారా అమ్మాజీతో పాటు వైసిపి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, 37వ వార్డుకు చెందిన చింతపల్లి సత్యవతి తమ అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు సురా జగన్, వైసీపీ తూర్పు నియోజకవర్గ యువ నాయకులు రావడ నారాయణ, శ్రీకాంత్‌తో పాటు పలువురు పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా వేసి జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ చేర్చుకున్నారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని విధాల సహాయ సహ కారాలు అందిస్తామని, తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. జనసేనలో చేరిన నాయకులు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ ఓటమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

సామాన్య భక్తులే ముఖ్యం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహా లక్ష్మీనృసింహ స్వామివారి నిజరూప (చందనోత్సవం) దర్శనం ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈఓ శ్రీనివాసమూర్తి, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో కొండపై ఆనంద నిలయంలో సమావేశం జరిగింది. ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా రూ.1,000/- లు టిక్కెట్లను విడుదల చేశారు. వివిఐపి టిక్కెట్లు రూ.1,500/-, 5,000 నెంబర్లు, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు రూ.1,000/-, 15,000 వేల నెంబర్లు, రూ . రూ.300/-, 15,000/ నెంబర్లు ముద్రించినట్లు ప్రకటించారు. క్యూలైన్లు సుమారు 7 కి.మీలు ఒక్కసారి 27,000 మంది భక్తులు ఉండవచ్చునని, ఆర్టీసీ 40, ప్రయివేట్ బస్సులు 45 మొత్తం 85 బస్సులు కొండపైకి కొండ క్రిందకు అడవివరం, పాత గోశాల వరకు ఏర్పాటు చేశామ న్నారు. అనువంశిక ధర్మకర్త, వివిఐపిలకు తెల్లవారుజామున మాత్రమే అంతరాలయం దర్శనం పిదప ఎంతటివారైనా అంత రాలయం దర్శనం లేదని, నిజరూపంలో ఉన్న స్వామివారిని నీలాద్రి గుమ్మం నుండి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక వంతెనపై నుండి దర్శనం లభిస్తుందని అన్నారు. సుమారుగా 2,500 మంది పోలీసులను ఉపయోగిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర శాఖ అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ స్థానం పరిధిలో వినియోగించనున్న ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఇది వరకే ర్యాండమైజేషన్ పూర్తయినప్పటికీ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, రాజకీయ పార్టీల అభ్యర్థుల సమక్షంలో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంటు నియోజకర్గ పరిధిలో ఉన్న 1,800 పైచిలుకు పోలింగ్ కేంద్రాల్లో వినియోగించేందుకు అనువుగా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈవీఎంలను కేటాయిం చారు. ఈవీఎంల నోడల్ అధికారి టి.ప్రవీణ, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఐటిబిఐని సందర్శించిన డిఎస్‌టి బృందం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇక్యుబేషన్(ఐటీబిఐ) కేంద్రాన్ని డిఎస్‌టి నిపుణుల బృందం డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్ యాదవ్‌లు సందర్శించారు. ఇన్నోవేషన్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ రంగాలో పనిచేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటీబిఐ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం అతిధులకు స్వాగతం పలికారు. ఐటీబిఐ-సిఈఓ రవి ఈశ్వరపు గత ఏడాది కాలంలో చేసిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి తదితర అంశాలను వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుని లాభదాయకంగా పయనిస్తున్న విధానాన్ని తెలియజేశారు. స్టార్టప్ సంస్థల స్థాపనకు భవనాల అవసరం ఉందని, దీనికి అవసరమైన నిధులను డిఎస్‌టి నుంచి అందించాలని కోరారు. డిఎస్‌టి ప్రతినిధులు ఏయూ ఐటిబిఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, రీసెర్చ్-డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఏ.కె.ఎం పవార్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం పాల వలస గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటి ంటికీ తిరిగి వివరించారు. ఎన్నికల్లో వైసీపీ భీమిలి అసెంబ్లీ అభ్యర్థిగా అవంతి శ్రీను, విశాఖ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగోతు అచ్చిఅమ్మ, ఎంపీ టీసీ రౌతు వెంకటరావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, నాగోతు మహేష్, పాలవలస రమేష్, ధనియాల సురేష్, ధనియాల సూరిబాబు, ఎల్లారావు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంకి కుర్చీలు వితరణ

విశాలాంధ్ర - భీమిలి: ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో భీమిలి కుమ్మరి పాలెంలో ఉన్న ఇండోర్ స్టేడియంకు పది కుర్చీలను అందజేశారు. స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ నేర్చుకోడానికి వస్తున్న ఆటగాళ్ళు, జిమ్‌లో వ్యాయామం చేయడానికి వచ్చే వారి సౌకర్యార్థం ఈ కుర్చీలను అంద జేసామని ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, గోపి మారోజు, నరేంద్ర కుమార్ కందివలస, షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ బి.వి.ఎస్.ఫల్గుణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

వై జంక్షన్లో రూ.లక్షన్నర పట్టివేత



విశాలాంధ్ర - గాజువాక: ఎస్ఎస్టి టీం 1లో జీవీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ రామనారాయణ, అప్పారావు ఆధ్వర్యంలో విశాఖలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బలోరే వాహనంలో లక్షా 50 వేలు నగదును సీజ్ చేశారు. కె.వి రమణమూర్తి అనే వ్యక్తి గాజువాక జంక్షన్ గంగవరం పోర్టు వై జంక్షన్ మీదుగా వెళుతున్నారు. ఈ నగదును సీజ్ చేసినట్టు తెలిపారు.

మసీద్‌లను సందర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి

విశాలాంధ్ర - మర్రిపాలెం: పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 57, 58 వార్డుల్లో గల మసీద్‌లను ముఖ్య నాయకులతో కలిసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సందర్శించారు. ఆయా మసీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఆయన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను గెలిపించాలని ముస్లిం పెద్దలను విజ్ఞప్తి చేశారు. ముస్లిం సమాజం ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, వైసీపీకి మద్దతు తెల పాలని కోరారు. ఆయా వార్డుల్లో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు. 2019 మేనిఫెస్టో నవ రత్నాలు ప్రజలందరికీ మేలు కలిగించాయని పేర్కొన్నారు. ఆడారి వెంట 57, 58 వార్డుల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొమ్ము ఎంవీవీది ఓటు వెలగపూడిది..!

- తూర్పులో ఎంవీవీకి ఎదురుగాలి
- ఎంవివి, జీవీ రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఇప్పటివరకు మూడుసార్లు విశాఖ తూర్పు నియోజకవర్గంలో గెలిచి అధికార వైసీపీకి గట్టి సవాల్ విసురుతున్న వెలగపూడి రామకృష్ణ బాబుకు చెక్ పెట్టేందుకు వైసీపీలోని అగ్ర నేతలు దృష్టి సారించడంతో వైసీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంవివి సత్యనారాయణ బరిలో నిలిచారు. అంతకుముందు యాదవ సామాజిక వర్గానికి చెందిన అక్కర మాని విజయనిర్మలను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించేందుకు వైసీపీ అధినేత జగన్ సానుకూలంగా ఉన్నప్పటికీ, అదే సామాజిక వర్గానికి చెందిన సొంత పార్టీలోని వంశీకృష్ణ శ్రీనివాస్, గొలగాని శ్రీనివాస్ వర్గాలు పైకి సహకరించినట్టు చెబుతూ అక్కరమానికి వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమవడంతో తప్పని పరిస్థితుల్లో పెద్ద ఓటు బ్యాంకు కలిగిన యాదవ సామాజిక వర్గ అభ్యర్థిని మానుకొని సీఎం జగన్ తూర్పు బరిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎంవివి సత్యనారాయణను నిలిపి పెద్ద సాహసమే చేశారు. దానికి తగ్గట్టే ఎంవివి సత్యనారాయణ కూడా ఇప్పటికే మూడు నెలలుగా ప్రతిరోజు గడపగడపకు పాదయాత్ర అంటూ ఎన్నికల ప్రచారం ముందే నిర్వహించిన వ్యక్తిగా రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. ఎంత కష్టపడి ప్రచారం చేస్తున్నప్పటికీ, వార్డు స్థాయి నాయకులు, కార్పొరేటర్లు సహకారం లేకపోతే ఓటమి తప్ప దాని గ్రహించిన ఎంవివి నియోజకవర్గ పరిధిలో ఉన్న దాదాపు అన్ని వార్డుల కార్పొరేటర్, వార్డు స్థాయి నాయకులకు భారీగానే తాయిలాలు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. దీంతోపాటు చోటా మోటా నాయకులను కూడా డబ్బు ఆశ చూపి తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ఎంవివి చేశారని ఆ పార్టీలోని నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. కానీ ఎంత చేసినా వార్డు స్థాయి నాయ కులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, చోటా నాయకులు కూడా ఎంవివి సత్యనారాయణకు పెద్ద ఎత్తున సహాయ నిరాకరణ చేస్తున్నారు. అదే సమయంలో యాదవులు కూడా ఎంవీవీకి ఓటు వేసేందుకు వెనుకాడుతున్నట్టు తెలుస్తోంది. కొన్ని వార్డుల్లో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సిద్ధం సభలకి హాజరయ్యే ఒక్కొక్కరికి రూ.వెయ్యి రూపాయలు పంచినప్పటికీ, ఒక్క ఓటుకు రూ.5 వేలు ఇచ్చినా సరే తాము డబ్బులు మాత్రం ఎంవీవీ దగ్గర తీసుకున్న ఓటు మాత్రం వెలగపూడికే వేస్తామని కొంతమంది బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

అదే సమయంలో ఆయనకు అసలు ఓటు ఎందుకేయ్యాలని...

ఆయన ఎంపీగా ఉన్నప్పుడు విశాఖపట్నంకి చేసింది ఏమిటని..? ఇప్పుడు తూర్పు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గానికి ఏం చేస్తారో తెలీదని అదే వెలగపూడి అయితే ఇప్పటికే నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ ఎవరు ఏ పని మీద వెళ్ళినా సహాయం చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు చాలామందిలో వాదన వినిపిస్తుంది. దీనికి తోడు ఇటీవల తూర్పు నియోజకవర్గంలో పలు ప్రైవేట్ సంస్థలు చేసిన సర్వేలో కూడా ఎంవివి వెనకబడ్డారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. గెలుపోటములు సహజమే కానీ అది మిగిలిన వారి విషయంలో ఓ లెక్క ఎంవివి అతని మిత్రుడు విషయంలో మరో లెక్కగా ఉంది. వైసీపీలో ఎంవివి అతని మిత్రుడు జీవీది విచిత్రమైన పరిస్థితి. గెలిస్తే ఎంవివికి మంత్రి పదవితో పాటు అతని మిత్రుడు ఆడిటర్ జీవికి మంచి నామినేటెడ్ పోస్ట్ కూడా కచ్చితంగా దక్కుతుంది అనేది ఆ పార్టీ వర్గాల వాదన. అదే సమయంలో ఓడిపోతే ఇక వైసీపీలో వారి రాజకీయ జీవితం ముగిసినట్టేనని ఆ పార్టీ వర్గాల్లోని మాట. జరిగిన నష్టాన్ని గమనించి, ఇప్పుడున్న పరిస్థితిని ఎంవివి తనవైపు అనుకూలంగా మార్చుకోగలరా...? నియోజకవర్గ ప్రజల్లో ఆదరణ పొంది ఓట్లు సాధించగలరా.. అనేది వేచి చూడాల్సి ఉంది.

ఒక్క అవకాశం ఇవ్వండి అండగా ఉంటా

పెద్దలు ఆయనకి ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కానున్నారని, ఈ నేపథ్యంలో తనను తూర్పు నుంచి గెలిపించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ కోరారు. వార్డ్ కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే మూడుసార్లు ఒక వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారని, అయినా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. తనకు ఒక్క అవకాశం కల్పించి చూడాలని తాను ఎల్లవేళలా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎంపీగా ఉన్న ఐదేళ్ల కాలంలో నిత్యం తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నట్టు వెల్లడించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఆదర్శనగర్‌లో పలు మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు

తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 10వ వార్డ్ ఓల్డ్ డైరీ ఫాం, ఆదర్శనగర్ ప్రాంతాలలో శుక్రవారం ఎంవివి పలు మసీదులను సందర్శించి మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత

విశాఖ ఉజ్వల భవిష్యత్తుకు జగనన్నే సిఎం కావాలి

విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర -విశాఖ సిటీ: యువతరం ఉజ్వల భవిష్యత్తు కోసం, విశాఖ మహానగరంగా రూపొందాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం చాలా ఉందని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ప్రతి ఇంటి తలుపు తట్టి మరీ సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే అన్ని వర్గాలు ఉన్నతి సాధిస్తాయని ఆయనకు అండగా యువశక్తి అంతా కదలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. సినీనటులు కృష్ణ, మహేష్ బాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జగదాంబ సెంటర్ నుంచి పూర్ణ మార్కెట్ వరకు వైయస్‌ఆర్సీపీ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్, పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణ మార్కెట్ వద్ద జరిగిన సభలో ఝాన్సీ మాట్లాడుతూ వైయస్ జగన్ మరోసారి వస్తే విశాఖ రూపురేఖలు మారిపోతాయని, పరిపాలనా రాజధానిగా, లక్ష కోట్ల రూపాయలతో విశాఖ విజన్ ప్రణాళికతో నగరంలో అత్యాధునిక సదుపాయాలు, రోడ్లు, ఫ్లైఓవర్లు, ఇతరత్రా వాటితో గ్రోత్ హబ్ ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఇది ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా పెద్ద సంఖ్యలో యువతీ యువకులు ముందుకు రావడం చాలా సంతోషదాయకంగా ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. విశాఖ ఆడపడుచునైన తనకు మద్దతు పలికి పార్లమెంటులో విశాఖ ప్రజల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కృష్ణ - మహేష్ బాబు అభిమానుల భారీ ర్యాలీ

ఎన్నికల్లో వైయస్ ఆర్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ జగదాంబ సెంటర్, డస్ పల్లా, విశాఖ సెంటర్, జైన్ భవన్, హనుమాన్ మందిరం మీదుగా పూర్ణ మార్కెట్ వరకు కృష్ణ - మహేశ్ బాబు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా మహేష్ బాబు పాటలకు నృత్యాలు వేస్తూ ఉత్సాహాన్ని నింపారు. మహేష్ పాటలకు అనుగుణంగా స్థానికులు కూడా చప్పట్లు, కేరింతలతో ప్రచార పర్వంలో ఉత్తేజాన్ని పెంచారు. సుమారు అర కిలోమీటరు మేర బారులు తీరిన అభిమానుల జగదాంబ నుంచి పూర్ణా మార్కెట్ రహదారి నిండిపోయింది. వేలాది మంది యువతీ యువకులు, మహిళలు ఈ ప్రచారంలో పాల్గొని వాసుపల్లి గణేష్ కుమార్ కు, బొత్స ఝాన్సీకి మద్దతు పలకాలంటూ విజ్ఞప్తి చేశారు.

అపూర్వ ఆదరణ

అత్యంత ఉత్సాహంతో ఉరకలు వేస్తున్న యువతరం ప్రచారాన్ని చూస్తూ నిత్యం బిజీగా ఈ ప్రాంతాల్లోని వాణిజ్య సంస్థల నుంచి బయటకు వచ్చి మరీ బొత్స ఝాన్సీ, గణేష్ కుమార్‌లకు మద్దతు పలికారు. దారిపొడవునా షాపింగ్ కాంప్లెక్స్ ల ముందుబారులు తీరిన ప్రజలు బొటనవేలు చూపుతూ, చూపుడువేలు తిప్పుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామనీ, చేతులు ఊపుతూ, మరికొందరు గౌరవ సూచకంగా నమస్కారం పెడుతూ వైయస్ఆర్ సీపీ అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్‌లు వీరందరినీ ప్రచార రథం మీద నుంచి పలకరిస్తూ తమకు ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మహేష్ బాబు అభిమానుల సంఘం ప్రతినిధులు గాజుల వెంకట్రావు, రమణ, సిహెచ్ అప్పారావు, సుబ్రహ్మణ్యం, రాంబాబు తదితరులు అనేక మంది పాల్గొన్నారు.

నంద్ ఘర్ ఉద్యమంలో చేరిన మనోజ్ బాజ్‌పేయ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశం అంతటా 14 లక్షల మంది అంగవాడీలను సమూలంగా మార్చే లక్ష్యంతో నంద్ ఘర్, ఒక జాతీయ ఉద్యమం - అగర్ బచ్‌పన్ సే పూచా ఖానా ఖాయా, తోహ్ దేశ్ కా కల్ బనాయా - ను నటుడు మనోజ్ బాజ్‌పేయితో ఆవిష్కరించింది . నంద్ ఘర్ యొక్క ఈ ఉద్యమం సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన పౌష్టికాహారం మరియు పిల్లలకు అత్యుత్తమ ప్రీస్కూల్ విద్యను అందించడం ద్వారా భారతదేశ భవిష్యత్తు తరాన్ని పోషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యమంలో చేరిన మనోజ్ బాజ్‌పేయిని స్వాగతించిన వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్ మాట్లాడుతూ, "ప్రాజెక్ట్ నంద్ ఘర్ అనేది ఆరోగ్యం పోషకాహారంపై దృష్టి సారించి పిల్లలు మహిళల మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే జాతీయ ఉద్యమం. పెరుగుతున్న ఈ ఉద్యమానికి మనోజ్ బాజ్‌పేయి తన మద్దతును అందించినందుకు మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు.

6న వాణిజ్య వాహనాల మెకానిక్‌లకు ఎస్ కేఎఫ్ శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రత్యేకంగా వాణిజ్య వాహనాల మెకానిక్ల కోసం రూపొందించబడిన "ఇన్బాల్ కాన్ఫిడెన్స్, ఇన్బాల్ ఎస్ కే ఎఫ్ అనే సమగ్రమైన దేశవ్యాప్త ట్రక్ యాక్టివేషన్ ప్రచారాన్ని ప్రారంభించినట్లుగా, ఆటోమోటివ్ పరిష్కారాల ప్రధాన ప్రదాత అయిన ఎస్ కే ఎఫ్ ఇండియా ప్రతినిధి అళగేసన్ థాసరి చెప్పారు. మే 6న విశాఖపట్నంలోని మెకానిక్ లతో శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్‌కేఎఫ్ కమర్షియల్ వెహికల్ ఉత్పత్తుల గురించి అవగాహన కల్పించడం, ఆటోమోటివ్ రంగంలో సుస్థిరతకు మద్దతు ఇవ్వడం ద్వారా మెకానిక్ల జీవితాలను క్రమబద్ధీకరించడంలో కీలక పాత్రను ప్రదర్శించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం అన్నారు. ఎస్‌కేఎఫ్‌లో తాము సేవలు అందించే పరిశ్రమలు, భాగమైన సమాజం మరియు నివసించే గ్రహం పట్ల మా బాధ్యతను మేము గుర్తిస్తామన్నారు.

ఎయిర్ బీఎన్బీ నుంచి నూతన ఐకాన్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రముఖ ఆతిథ్యరంగ సంస్థ ఎయిర్ బీఎన్బీ నూతన ఐకాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సంగీతం, చలనచిత్రం, టెలివిజన్, కళ, క్రీడలు మరిన్నింటిలో ప్రపంచంలోని ప్రముఖులచే హోస్ట్ చేయబడిన అసాధారణ అనుభవాల యొక్క కొత్త వర్గం గా నిలుస్తున్నాయి. ఈ చిహ్నాలు ఫెరారీ మ్యూజియంలో, ప్రిన్స్ పర్పుల్ రెయిన్ హౌస్ ను కూడా ఇందులో భాగం చేశారు. బాలీవుడ్ ఐకాన్ జాన్వీ కపూర్ ను బ్రాండ్ అంబాసిడర్ గా ఎయిర్ బీఎన్బీ ఎంపిక చేసింది. ఎయిర్ బీఎన్బీలో మొదటి 11 చిహ్నాలను ఆవిష్కరిస్తున్నామనీ ఏడాది పొడవునా ప్రపంచవ్యాప్తంగా కొత్త అనుభవాలు వస్తాయనీ ఎయిర్ బీఎన్బీఇండియా జనరల్ మేనేజర్, ఆగ్నేయాసియా, హాంకాంగ్ తైవాన్ అమన్‌ప్రీత్ బజాజ్ అన్నారు.

మూడో వార్డులో పలువురు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి నియోజకవర్గంలో జీవీఎంసీ 3వ వార్డు క్రిష్ణాకోలని బొడ్డోడు గెడ్డ వీధి నుంచి పలువురు నేతలు వైసిపిలోకి చేరారు. భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ , బి.యస్.పి పార్టీ నుంచి నక్కా గురుమూర్తి, రామలప్పదు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే జనసేన నుండి కదిరి యల్లాజి ఆధ్వర్యంలో బోయి వీధి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవంతి వెంటే మేము అంటూ ఆయన విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని పరామర్శించిన అవంతి

విశాలాంధ్ర - భీమిలి: జీవీఎంసీ రెండో వార్డ్ నమ్మి వాని పేట గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అవంతి శ్రీనివాసరావు అదే గ్రామంలో నివాసముంటున్న నమ్మి చరణ్ తేజ్ కుటుంబాన్ని పరామర్శించారు. గత రెండు నెలలుగా యాక్సిడెంట్ అయి కుడికాలు మూడు చోట్ల విరిగిపోవడంతో ఇంటర్ సెకండియర్ ఎగ్జామ్ కూడా రాయలేని పరిస్థితిలో ఉన్న చరణ్ తేజను పరామర్శించారు.

గండిగుండంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గండిగుండం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. గండిగుండం గ్రామం పరిసర ప్రాంతాలకి చెందిన సుమారు 209 మంది వైద్య శిబిరం లో పరీక్షలు చేయించుకున్నారు. స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ వర్మ డాక్టర్ అజ్మాల్, డాక్టర్ బాలాజీ, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి షహనాజ్ సాధియ రోగులకు వైద్య సేవలు అందించారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ, కృష్ణ మోహన్, సచివాలయం కార్యదర్శి షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కార్మికుల

సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టు నుండి సరఫరా కావాల్సిన కోకింగ్ కోల్ సరఫరా కానందున విశాఖ స్టీల్‌ప్లాంట్ కోక్ ఓవెన్ డిపార్టుమెంట్‌లో తీవ్ర సమస్యలు ఏర్పడ్డాయని 'సి అసోసియేషన్? ఎపి హైకోర్టులో పిటీషన్ వేసింది. గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యనియన్ కూడా హైకోర్టు కేసులో చేరింది. గంగవరం పోర్టులో కార్మికులు సమ్మె చేస్తున్నందువల్ల కోకింగ్ కోల్ సరఫరా చేయలేకపోతున్నామని గంగవరం పోర్టు యాజమాన్యం ఎపి హైకోర్టులో వాదన చేసింది. హైకోర్టు ఈ వాదనలను తిరస్కరించింది. ఎపి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం గంగవరం పోర్టు యాజమాన్యం యూనియన్‌తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి. గంగవరం పోర్టు కార్మికులు వెంటనే విధులకు హాజరుకావాలని హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే తేది 24-6-2024న ఎపి హైకోర్టు తిరిగి విచారించి తగిన నిర్ణయాలు చేస్తుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. దీని ప్రకారం కార్మికులు 4-5-2024 నుండి గంగవరం పోర్టులో విధులకు హాజరవుతారు. జిల్లా అధికారులు కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నించినా పోర్టు యాజమాన్యం చర్చల్లో నోరుమెదవలేదు. ఈలోగా యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిరది. ముగ్గురు నాయకులను మూడు రాష్ట్రాల సిమెంట్ కంపెనీలకు ట్రాన్స్‌ఫర్ చేసింది. 5గురు నాయకులను అక్రమంగా సస్పెండ్ చేసింది. గంగవరం పోర్టులో కార్మికులందరికీ యాజమాన్యం 5రోజులు జీతాలు కోత విధించింది. ఈ కక్షసాధింపు చర్యలను విరమించుకోవాలని కార్మికులు కోరుతున్నారు. గంగవరం పోర్టు పూర్తిగా స్థంభించినా దున్నపోతుపై వర్షం పడినట్లు యాజమాన్యం వ్యవహరించింది.

పోర్టు ప్రారంభించిన గత 16 సం?ల నుంచి గతంలో డివిఎస్ రాజు, ఇప్పుడు అదానీలు కార్మికులకు ఏ చట్టం అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యహరించారు. గంగవరం పోర్టులో కార్మికులకు శ్రమ ఎక్కువ. జీతం తక్కువ. 16 సంవత్సరాల నుండి పనిచేసిన స్కిల్డ్ కార్మికులకు కూడా నెలకు రూ.15వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. కార్మికులందరికీ బేసిక్ రూ? 3700 లు మాత్రమే ఇ.ఎస్.ఐ లేని కార్మికులకు ఏ మెడికల్ సౌకర్యంలేదు. బోనస్ అందరకూ రూ.12 వేలే. పిఎఫ్ రెండు వైపులా కార్మికుల జీతాల్లో కోస్తున్నారు. పే స్లిప్‌లు కూడా ఇవ్వరు. 8 గంటలు డ్యూటీ తరువాత మరో 8 గంటలు పనిచేస్తే సిఆఫ్ ఇస్తారు. డ్యూటీ తరువాత 3 గంటలు అదనంగా పనిచేసినా ఏమీ ఇవ్వరు. శెలవులు, ఇతర ఎలవెన్సులు నామమాత్రం. గంగవరం పోర్టు యాజమాన్యం హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి కార్మికులతో చర్చించి సమస్యలు తక్షణం పరిష్కరించాలని యూనియన్ నేతలు కోరారు.

భీమిలి జీవీఎంసీ రెండవ వార్డ్‌లో అవంతి ప్రచారం

విశాలాంధ్ర - భీమిలి: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమిలి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవీఎంసీ రెండవ వార్డ్ పరిధిలో ఉన్న యాతకుమ్మరిపేట, బ్యాంక్ కాలనీ, నమ్మి వానిపేట, జీరుపేట, చిళ్ళపేట, రాయపాలెం, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అధికార పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలకు ఒకసారి కనిపించే నాయకులకు ఓటు వేస్తారా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి అందిస్తూ సేవ చేస్తున్న అవంతి శ్రీనివాస్‌రావుకు ఓటు వస్తారా అని ప్రజలను ప్రశ్నించారు. ముఖ్యంగా ఎన్నికలప్పుడు కనిపించే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందజేశామని అటువంటిది ఇప్పుడు వస్తున్న ప్రత్యర్థి నాయకుల మాయ మాటలు నమ్మవద్దని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని అధికారం చేపట్టే దిశగా ప్రజలందరూ మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. స్థానిక సమస్యలను సైతం పరిష్కించానని ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించామని తెలియజేశారు. గత ప్రభుత్వాల పాలనలో ఏ పథకం కావాలన్నా అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా

ప్రభుత్వ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని మార్చి కులం మతం ప్రాంతం పార్టీలు చూడకుండా ఎటువంటి లంచాలు లేకుండా వివక్ష చూపకుండా ప్రజల గడప దగ్గరకి ప్రతి పథకం అందించామని తెలియజేశారు. కావున ప్రజలను ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు నాయకులు కోలా గురువులు, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ కొప్పల ప్రభావతి, రెండవ వార్డ్ నాయకులు ఎస్.సరలారాణి, కరుణాకర్ రెడ్డి, అక్రమాన్ని రామానాయుడు, కొప్పల రమేష్, చిల్ల భాస్కర్ రెడ్డి, జీర్ వెంకటరెడ్డి, బి.హరి, కిరణ్ రెడ్డి, వంశి రెడ్డి కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

14వ వార్డు ఎన్నికల ప్రచారంలో కె.కె.రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 14వ వార్డులో 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో నరసింహ నగర్ ప్రాంతంలో ఉదయం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియో జకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా నరసింహ నగర్ ప్రాంతంలో గిరి ప్రదర్శనకు వెళ్లే రోడ్లు, ఇతర రోడ్లు, డ్రైన్స్ పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో 1500 వందల కోట్లు పెట్టుబడితో ప్రసిద్ధి చెందిన రహేజా గ్రూపు వారి ఇనార్బిట్ మాల్ తీసుకురావడం జరిగిందని తద్వారా సుమారు 15000 మందికి ఉపాధి దొరకనుందని ఆయన అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, 14వ వార్డు సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన కాంగ్రెస్, టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఇటీవలే కాంగ్రెస్ నుండి వైసీపీలో చేరిన గొంపా గోవిందరాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల పలువురు కాంగ్రెస్ నేతలు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు,గొంపా శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్, ఎండి హర్షద్,43వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి ఫాతిమా, 49 వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్, వి.ఆనంద్ కుమార్, 48వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏ.రాజేష్, వైస్సార్సీపీ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు. 26వార్డు రామకృష్ణనగర్, చిన్నూరు, లలిత నగర్‌కు సంబంధించిన టీడీపీ నాయకులు, ముత్యం యువసేన సభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె.కె.రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో

పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జివి రవిరాజు, వైసిపి మహిళా నాయకురాలు అమ్మాజీతో పాటు బ్రాహ్మజీ, రాంబాబు, కిషోర్, సురేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 6 నుండి జీ తెలుగులో జానకి రామయ్యగారి మనవరాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆప్యాయత అనురాగాల మధ్య సాగే అందమైన ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జానకి రామయ్య గారి మనవరాలు ఈనెల 6 నుంచి జీ తెలుగులో ప్రసారం కానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ కథ తరతరాల నుంచి వస్తున్న మిఠాయి వ్యాపారం చేస్తున్న ఉత్తమ్ (రాజీవ్) చుట్టూ తిరుగుతుందన్నారు. కుటుంబం, ప్రేమ మధ్య సాగే ఆసక్తికర కథాంశంతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు జీ తెలుగు వీక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు. ఈ సీరియల్లో రాజీవ్, సంగీత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ఫాతిమా బాబు, రాజశేఖర్, అర్చన, జాకీ, కల్యాణ్ ప్రసాద్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారన్నారు.

ప్రతిభావంతులైన నటీనటులు, అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ మీరూ తప్పక చూడాలన్నారు. ఈ సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందని వివరించారు.

ఎన్ఆర్ఐ, ఐటీ వింగ్ సేవలు ప్రశంసనీయం

ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ప్రచార బస్సు ప్రారంభోత్సవంలో బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల కాలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించిన మేలు గురించి యువతకు వివరించడంలో ప్రవాస భారతీయుల విభాగం, ఐటీ వింగ్ చేస్తున్న కృషి అభినందనీయమని బొత్స ఝాన్సీ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని ప్రారంభించిన సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవాలనే సంకల్పంతో ప్రత్యేకంగా అమెరికా నుంచి వచ్చి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రయత్నించడం ఎంతో అభినందనీయమన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు లక్ష కోట్లతో ప్రతిపాదించిన విజన్ విశాఖ, పరిపాలన రాజధానిగా విశాఖ, ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే ప్రణాళికలు తదితర అంశాలపై సీఎం ఆలోచనలు ఆశయాలను, లక్ష్యాలను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. గడచిన ఐదేళ్ల కాలంలో జగనన్న ఇచ్చిన హామీలను నెరవేర్చిన తీరును, అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి చైతన్యవంతులను చేయాలని ఆమె పిలుపునిచ్చారు. వైఎస్‌ఆర్సిపి ఎన్నారై విభాగం ప్రతినిధి, అమెరికాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి రత్నాకర్ ఆధ్వర్యంలో సుమారు 25 మంది ఎన్నారైలు, ఐటీ రంగ నిపుణులు ఈనెల 11వ తేదీ వరకు బస్సు యాత్ర ద్వారా ఈ బస్సు యాత్ర ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు.